

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## నేటి నుంచి వారం రోజుల పాటు ఒంటి పూట బడులు

**బిట్రగుంట, జూన్ 11 ప్రభాతవార్త** రాష్ట్రంలో వేసవి ఉష్ణోగ్రత తీవ్రత దృష్ట్యా ఈ నెల 12 నుంచి 17వ తేది వరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 7.30 నుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి వి.జయంతిబాబు తెలిపారు. ఈ మేరకు పాఠశాలల ఉన్నతాధికారుల నుండి ఆదివారం ఉత్తర్వులు అందాయని తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యంలో నడిచే పాఠశాలలు కూడా ఈ ఉత్తర్వులను తప్పక పాటించాలని ఉల్లంఘించి రెండు పూటలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తీర ప్రాంతంలో హోరాహోరీగా కొనసాగుతున్న వాలీబాల్ పోటీలు



**బిట్రగుంట, జూన్ 11 ప్రభాతవార్త,** బోగోలు మండలం అలిచర్లబంగారుపాళెం గ్రామంలో గత మూడు రోజులు నుండి కాండ్ర సతీష్‌నాయుడు యువనేస్తం ఆధ్వర్యంలో అంతర్‌జిల్లాల మత్స్యకార యువతకు జరుగుతున్న వాలీబాల్ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. మొత్తం వివిధ జిల్లాల తీర ప్రాంతాల నుండి ఈ పోటీలలో 52 జట్లు పాల్గొన్నాయి. ఇందులో ఆరు జట్లు వీకెండ్‌కు చేరుకున్నాయి. ఈ పోటీలు ఆసక్తికరంగా రేయింబవళ్లు నిర్వహించడంతో మత్స్యకార యువతలో పోటీతత్వంతో పాటు ఉత్సాహాన్ని నింపాయి. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటిని పారదోలి యువతను క్రీడల వైపు మళ్లించాలన్న ఉద్దేశంతో పాటు పోటీతత్వం, స్నేహపూరిత వాతావరణం తీర ప్రాంతాలలో కల్గించాలనే ఉద్దేశంతో కాండ్ర సతీష్‌నాయుడు అంతర్‌జిల్లాల వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు.

## పోటీతత్వాన్ని అలవరుచుకోవాలి



**కోవూరు, జూన్ 11 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పోటీతత్వాన్ని అలవరుచుకోవడమే కాకుండా క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయడం ద్వారా వారిలోని మేదస్సు మరింత మెరుగుపడుతుందని కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అ గ్రంథాలయంలో ఎందరో మహనీయులకు సంబంధించిన గ్రంథాలు ఉన్నాయని, అటువంటి వాటిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల రోజుల పాటు విద్యార్థులకు మంచి విజ్ఞాన శిబిరం అందించేలా లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు రంగారెడ్డి, కల్పన, సీనియర్ పాఠకులు సత్యనారాయణలు కృషి చేశారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి, కోవూరు శివాలయం చైర్మన్ బి. సురేష్, వార్డు సభ్యురాలు ఐ. విజయమ్మ, అసిస్టెంట్ కల్పన పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## మేలుజాతి పశువుల ఉత్పత్తికి కృషి



**కోవూరు, జూన్ 11 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు మండలం, గండవరం గ్రామంలో ఆవు రెండు దూడలకు జన్మనిచ్చింది. ఇందులో ఒకటి పెయ్య దూడ కాగా మరొకటి కోడె దూడగా ఉంది. రెండు దూడలు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నాయని వీటిని పరిశీలించిన ఏపీఎల్‌డీఏ చైర్మన్ జి. విజయ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం మేలుజాతి పశువుల ఉత్పత్తికి ఎంతగానో కృషి చేస్తుందని, పాడి రైతులు ప్రభుత్వం అందించే మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూలై నెల వరకు కృత్రిమ గర్భధారణకు సంబంధించిన వీర్యనాళికలను అందజేయడం జరుగుతుందని ఈ విషయాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డీఎల్‌డీఏ డైరెక్టర్ మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన ఉచిత ఆరోగ్య శిబిరం



**ఉలవపాడు, జూన్11, ప్రభాతవార్త** తీరప్రాంత ప్రజల ఆరోగ్య భద్రత, సంరక్షణ కోసం రామాయపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవు కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో మత్స్యకార సంక్షేమ సమితి, ఒంగోలు శ్రీనిధి ఫిషరీస్ పాలిటెక్నిక్ అండ్ ఒకేషనల్ కాలేజి మరియు చాకిచర్ల పట్టపుపాలెం గ్రామపెద్దలు, కాపులు, నాయకుల సహకారంతో ఈ ఆదివారం ఒంగోలు గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యు లచే మండలంలోని పెద్దపట్టపుపాలెం రామాలయం వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు సుమారు 450మంది రోగులకు ఉచితంగా వైద్యాధి అందించారు. ఈ వైద్య శిబిరాన్ని రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్‌కుమార్, వాయిల తిరుపాలు, ప్రళయకావేరి రామమూర్తి, ఆవుల ఒడయ్య, వాయల వెంకటేశ్వర్లు, తూపిలి వెంకటేశ్వర్లు, సున్నపు తిరుపతి, కవి ఆవుల వెంకట రమణ, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, రవి, మాల్యాద్రి, ఎస్సై షరీఫ్, మెరైన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, గ్రామప్రజలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్‌అజీజ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు జూన్ 11, ప్రభాతవార్త-వైద్యం** గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్. అబ్దుల్‌అజీజ్‌ని నగరంలోని హరనాథపురంలోని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి. శ్రీధర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నాటి రాజకీయాలు ఆదర్శం





**వరికుంటపాడు జూన్ 11 ప్రభాతవార్త** గత రాజకీయాలు ఆదర్శంగా ఉన్నాయని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆదివారం దుత్తలూరు మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతు 1977,78,83 ఎన్నికలలో పోటి చేసినప్పుడు రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ప్రజల ఆధరాబిమానాలతో ఆశీర్వదించి గెలిపించారని అన్నారు. ఇప్పటికి ఉదయగిరి ప్రాంతంలో ఆర్థిక స్థిరపడినవారు ఉదయగిరి అబివృద్ధికి ఎంతగానో పాడుపడుతున్నారని నాడు వారు చూపిన ఆదరణతోనే ఉదయగిరి ఎమ్మెల్యే స్థాయి నుండి ఉపరాష్ట్రపతి వరకు పదవులు చేపట్టానని అన్నారు. ఈ ఉదయగిరి ప్రాంత వాసులకు మాకుటుంబం ఎంతగానో రుణపడి ఉందని అన్నారు. అప్పటి ఎన్నికల సమయంలో ఆర్థిక సహాయం అందించడంతోనే ఉదయగిరి నుండి ఎమ్మెల్యేగా గెలిచానని నేను ఈ ప్రాంతంను ఎప్పటికి మరచి పోలేనని అన్నారు.

**వెంగమాంబ సన్నిదిలో ప్రత్యేక పూజలు** భక్తుల కొంగు బంగారం నర్రవాడ వెంగమాంబ తిరునాళ్ళ సందర్బంగా మొదటి రోజు నిలువ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కుటుంబసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలోని రాజకీయాలకు అతీతంగా పలు మండలాల నాయకు లు, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకొని వెంకయ్యనాయుడ్ని శాలువలు పూల బొక్కేలతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్య క్రమాలలో తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, పలువురునాయకులు పాల్గోన్నారు.

# జిల్లాలో 10స్థానాలు తెలుగుదేశం కైవశం



**ఆత్మకూరు , జూన్11ప్రభాతవార్త:** నెల్లూరుజిల్లాలో 2024లో 10నియోజకవర్గ స్థానాలను తెలుగుదేశంపార్టీ కైవశం చేసుకుంటుందని మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారా యణరెడ్డి జోస్యం చెప్పారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 13న ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రవేశించనున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం తెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 2024అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అందులో భాగంగా నెల్లూరు జిల్లా నుంచేఈ రాజకీయ మార్పునకు నాంది పలికిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసింది తానేనన్నారు. తాను నిర్మించిన ప్రభుత్వ భవనాలకు ప్రహరీగోడలు కూడా నిర్మించలేని స్థితి అధికారపార్టీ నాయకులు ఉన్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పర్యటనలో తాను ఇటీవల మాట్లాడిన మాటలపై వైసిపి నాయకులు చేస్తున్న చౌకబారు ప్రకటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. హోదాలు లేని అనామకులచేత పత్రికా సమావేశాలు ఏర్పాటు చేసి తనపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో అందరికి తెలుసన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోయువగళ పాదయాత్ర నిర్వహించేందుకు వస్తున్న యువనేత నారా లోకేష్‌బాబు పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు , శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని రామానారాయణరెడ్డి కోరారు.

**నయవంచన పాలనకు చరమగీతం పాడుతాం**

రాష్ట్రంలో వైసిపి నయవంచన పాలనకు చరమగీతం పాడడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగ ఉన్నారని తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో దోపిడీరాజ్యం రాజ్యమేలు తుందన్నారు. మద్యంమాఫియా, గ్రావెల్‌మాఫియా, భూదందా మాఫియా పెట్రేగిపోతున్నా యన్నారు. ప్రభుత్వం మీద వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతిపక్ష నేతలపై కక్షకట్టి పోలీస్‌కేసులు బనాయిస్తూ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తునా ్నరన్నారు. వైసిపిదుష్టపాలనకు 2024లో రాష్ట్ర ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి తమదైన రీతితో తీర్పు నిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. ఈసమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, రాష్ట్ర టిడిపి నాయకుడు టి.బి .జనార్ధన్, జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు పుట్టం బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ పరిధిలోని టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసం వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టాం !!



**కావలి, జూన్ 11 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'బాదుడే, బాదుడు...ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' అన్న కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన ఆదివారం రాత్రి కావలి నియోజకవర్గ టిడిపి నేతల చర్చా వేదిక జరిగింది. ఈ కార్యక్రమంలో బీద రవిచంద్ర ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సియం జగన్‌రెడ్డి పెంచిన అధిక ధరలను నిరసిస్తూ బాదుడే, బాదుడు, చెత్త ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలకు ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమాల ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకున్నామన్నారు. దీంతో రాష్ట్ర భవిష్యత్ కోసం మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వినూత్న పథకాల రూపకల్పనకు శ్రీకారం చుట్టడం జరిగింద న్నారు. జగన్‌రెడ్డి నాలుగేళ్ళ పాలనలో పేద, మధ్య తరగతి కుటుంబాల వారు కోలుకోలేని దెబ్బతిన్నారన్నారు. విద్యుత్, బస్సు, ఉప్పు, పప్పు, గ్యాస్, తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచాన్నారు. ఆఖరికి చెత్త మీద పన్ను వేసి చెత్త ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారని దుయ్యబట్టారు. వైసిపి అవినీతి అక్రమాలు, అరాచకా లు, దాడులు, తప్పుడు కేసులతో రాష్ట్రం అతలాకుతలమైందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. అభివృద్ధి గాలి కొదిలేశారన్నారు. ఇటువంటి పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమాల పట్ల దేశం ఆంధ్రా వైపు చూసిందన్నారు. ప్రజలు చూపించిన ఆదరణ, మనోగతం తెలుగుదేశం పార్టీకి ధైర్యం వచ్చిందన్నారు. ప్రజల్ని దోచుకుంటూ నెలనెల బటన్ నొక్కే అవినీతి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గణితి కెక్కారన్నారు. ఈ నాలుగేళ్ల దోపిడీ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వానికి పట్టం కట్టేందుకు రంగం సిద్దం చేసుకున్నారన్నారు. బడా బడా నేతలు, పారిశ్రామికవేత్తలు సీట్ల కోసం పార్టీ చుట్టు తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**మాలేపాటి నాయకత్వంలోనే యువగళం పాదయాత్ర...**

టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలోనే నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతమవుతుందని బీద రవిచంద్ర తెలిపారు. కావలి దేశంలో ఎటువంటి అపోహలు లేవన్నారు. మాలేపాటి పదిహేను నెలల ఇన్‌చార్జ్ పాలన పార్టీకి అండ, ధైర్యం కల్పించడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. గతంలో టిడిపిలో పనిచేసిన బీద మస్తాన్‌రావు, వంటేరు వేణుగోపాల్‌రెడ్డిలు కూడా చేయలేని ధైర్య సాహసాలు మాలేపాటి చేసి చూపించి పార్టీకి, క్యాడర్‌కు అండగా నిలిచారన్నారు. కావలి వైసిపి పాలనను ధైర్యంగా ఎదుర్కొంటూ కార్యకర్తలకు అండగా వున్నారన్నారు. టిడిపిలోకి కావ్య కృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్‌లు చేరుతున్నారన్నారు. వారితో చర్చలు జరపడం కూడా జరిగిందన్నారు. దీంట్లో రహస్యమేమి లేదన్నారు. అయితే ఫైనల్‌గా చంద్రబాబునాయుడు ఏమి చెబితే దానికే స్వాగతం పలుకుతామన్నారు. అంతేతప్ప వ్యక్తి పూజలు లేవన్నారు. సోషల్ మీడియా సృష్టిస్తున్న అపోహలకు ఎవరు లోనుకావద్దన్నారు. తలనొప్పులు తేవద్దన్నారు. 2005 సంవత్సరంలో టిడిపి త్రిసభ్య కమిటీ సభ్యుడుగా కావలిలో అడుగుపెట్టడం జరిగిందన్నారు. ఇక్కడ తాను పోటీ చేస్తానంటే సీటు నాదేనన్నారు. ఏ ఒక్కరు అభ్యంతరం పెట్టరన్నారు. పార్టీ అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని తాను పనిచేస్తునన్నారు. బీద మస్తాన్‌రావు పార్టీ మారడంపై చిన్నపాటి విమర్శలుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి నేతలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, పోతుగంటి అలేఖ్య, జ్యోతిబాబురావు, పోట్లూరి శ్రీనివాసులు, గుత్తికొండ కిషోర్‌బాబు, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, మొగిలి కల్లయ్య, డాక్టర్ ఎన్.ప్ర భాకర్‌నాయుడు, ఎస్.కె.మస్తాన్, మన్నవ రవిచంద్ర, తదితర టిడిపి నేతలు పాల్గొని మాట్లాడారు.

## కిక్కిరిసిన అభిమానుల మధ్య టిడిపి నేతలకు ఘనసత్కారం



**కావలి, జూన్ 11 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో ఆదివారం రాత్రి జరిగిన టిడిపి కావలి నియోజకవర్గ చర్చా వేదిక కార్యక్రమంలో కిక్కిరిసిన అభిమానుల మధ్య మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులను గజమాలతో టిడిపి కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. మాలేపాటి, రవిచంద్రల నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కావలి బృందావనం పసుపుమయమైంది. నేతలతో వేదిక కిక్కిరిసిపోయింది. కావలి నియోజకవర్గం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఉత్సాహంతో కేరింతలు కొట్టారు.

## నేటినుండి ఓంటిపూట బడులు



**నెల్లూరు, జూన్11 ప్రభాత వార్త- విద్య:** జిల్లాలో నేటినుండి పాఠశాలలను పునఃప్రారభ మవ్వనున న తరుణంలో వేసవితీవ్ర తను దృష్టిలో ఉంచుకుని ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు జి ల్లాలోని అన్నీ ప్రభుత వ, ప్రయివేట్ పాఠ శాలల్లో నేటి నుండి ఈనెల 17వరకు ఓంటి పూటబడులను నిర్వహించనున్నామ ని జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని పే ర్కొన్నారు. ఆదివారం ఆమె ప్రభా తవార్తతో మాట్లాడారు. రానున్నవారం రోజుల్లో రాష్ట్రంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనుం దన్న వాతావరణవాఖ అధికారుల సూచనలతో రాష్ట్ర పాఠశాలల విద్యా శాఖ అది కారులు ఈ మేరకు నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. నేటి నుండి జిల్లాలలోని అన్నీ పాఠశాలల్లో ఉదయం 7.30నిముషాల నుండి 11.30 బడులు నిర్వహించా లని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 8.30 గంటలకు రాగిజావ, 11.30గం టల కు మధ్యాహ్న బోజనాన్ని విద్యార్థులకు అందిచాలని సూచించారు. నిబందలను అ తిక్రమించిన వారిపై

## పల్లెపల్లెకు జనసేన బూత్ కమీటిలు ఏర్పాటు



**కలువాయి జూన్ 11 ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి పల్లెకు గ్రామానికి బూత్ కమీటిలు ఏర్పాటు చేసి జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా అందరం కలిసి కృషి చేయాలని పార్టీ మండల నాయకులు తెలిపారు.ఆదివారం బ్రాహ్మణ పల్లి గ్రామంలో జనసైనికులతో కలిసి బూత్ కమీటిలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా ఈనెల 14 నుండి గోదావరి జిల్లాలో వారాహి యాత్రలో బాగంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ బహిరంగ సభలు నిర్వహిస్తుండగా ఎటువంటి ఆటకం కలగకుండా విజయం చేకూరాలని ఆ పార్టీ మండల నాయకులు గ్రామ దేవత కలువాయమ్మ సన్నిధిలో పూజలు నిర్వహించారు.ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పరితపిస్తున్న పవన్ కళ్యాణ్‌ని ప్రతి ఒక్కరు ఆదరించి ప్రజాపాలనలో అవకాశం కల్పించాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు శ్రీరాం వెంకటపతి ,సుంకు రామకిషోర్, శ్రీరామ్ మనోహర్, రామనబోయిన గంగాదర్, పూలే రామకృష్ణా, కుంచే రాజేష్ ,పోలిపోగు తిరిపాల్,దూడల వెంకటరమణ, ప్రసాద్,పసుపులేటి భువన్‌కుమార్,ఆప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## పశుభీమా పదకం సద్వినియోగం చేసుకోండి



**కలువాయి జూన్ 11ప్రభాతవార్త:** వైఎస్ఆర్ పశుభీమా పథకాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డైరక్టర్ కె.వి సురేష్ తెలిపారు.స్థానిక పశువైద్యశాల నందు చేజర్ల,కలువాయి మండలాలల పశుసంవర్ధక సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఈ భీమా పథకం కిద పశువులు గుర్రెలు మేకలు పెంచే రైతులు కార్డు దారులు అదే విధంగా ఎస్‌సి ఎస్‌టిలకు 25 శాతం కట్టుకుంటే మిగిలన మొత్తాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. చేయూత లబ్దిదారులు పశుకిసాన్ క్రెడిట్ కార్డులను గురించి సంబందిత డాక్టర్లకు అందజేసేలా ఎహెచ్‌ఎలకు ఆదేశించారు. 75 శాతం సబ్సిడి కింద పశుగ్రాస విత్తనాలు రైతుకు సరఫరా చేయాలని ఆయన తెలిపారు. సంపూర్ణ మిశ్రమదానాన్ని రైతులకు ఆర్‌బికెల ద్వారా ఇండెంట్ చేసి అందజేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో చేజర్ల,కలువాయి మండలాల డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి ని కలిసిన "కొండా"

**వింజమూరు, జూన్11ప్రభాతవార్త:** దుత్తలూరు మండలం నర్రవాడలో వెలసియున్న శ్రీవెంగ మాంబతల్లి బ్రహ్మోత్స వాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం నర్రవాడకు వచ్చిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును ఆర్యవైశ్య సంఘం నాయకులు కొండా వెంకటప్రసాద్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్బంగా వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఉదయగిరి ఎమ్మెల్యే గా గెలుపొంది అంచలంచలుగా ఎదిగా నేటి, రాబోయే రాజకీయ తరాలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి వెంకయ్య నాయుడు అని కొనియాడారు.

## బస్సులు లేవాయే ..బడికివెళ్ళేదెలా ?

**చేజర్ల, జూన్11ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వేసవి సెలవులు పూర్తిచేసుకొని సోమవారం నుంచి పునఃప్రారంభం కానున్న దృష్ట్యా బడులకు వెళ్ళేదెలా అని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. చేజర్ల మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పేదలు నానా ఇబ్బందులు పడుతు తమ పిల్లలను ప్రవేటు పాఠశాలలకు పంపాల్సిన దుస్తితి ఏర్పడిందని వాపోతున్నారు .మండలంలో 5వ తరగతి పూర్తిచేసుకొని 6వ తరగతిలో చేరాలంటే సమీపంలోని ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. మాముదూరు మార్గంలో 15కు పైగా గ్రామాలకు అసలు బస్సు సౌకర్యమే లేదు. గతంలో ఈమార్గంలో చేజర్ల-సంగం మీదుగా నాలుగు సర్వీసులు నడిచేవి. ప్రస్తుతం ఆటోలు, ఇతరత్రా వాహనాలపైనే ఆధారపడి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెడ్డివారి కండ్రిక, ఓబులాయపల్లి, పెళ్ళేరు, గొల్లపల్లి, పాతపాడు గ్రామాల నుంచి తూర్పుపల్లి ఉన్నతపాఠశాలకు వెళ్ళాలంటే 5నుంచి7కిలోమీటర్ల వరకు కాలినడకనో , సైకిళ్ళమీదనో వెళ్ళాలి ్స వస్తోంది. అలాగే పెరుమాళ్ళపాడు, పుట్టుపల్లి, కొట్టాలు, ఉలవపల్లి, తిమ్మాయపాళెం గ్రామాల నుంచి చేజర్లకు వెళ్ళాలంటే బస్సులు లేని పరిస్థితి. కాకివాయి మార్గంలోను, కోటితీర్థం మార్గంలోను ఇదే పరిస్థితి మండలంలోని దాదాపు సగం గ్రామాలకు బస్సు సౌకర్యం లేక పలువురు విద్యార్థులు డ్రాపవుట్స్‌గా మారే దుస్తితి ఏర్పడుతోంది. ఒకవేళ పిల్లలను చదివించుకోవాలంటే అప్పో సప్పో చేసి ప్రవేటు పాఠశాలల్లో వేలాది రూపాయలు వెచ్చించి చేర్పిస్తున్నారు. ఈ విషయమై అధికారుల దృష్టికి ఎన్ని మార్లు తీసుకెళ్ళినా స్పందించిన దాఖలాలు లేవు. అలాగే ప్రభుత్వం బస్సు లేని గ్రామాల విద్యార్థులకు ఒక్కొక్కరికి 3వేల రూపాయల వరకు ఆటో చార్జీలు ఇస్తామని చెబుతున్నారే తప్ప వాటిని చెల్లించిన దాఖలాలు లేవు. దీంతో విద్యార్థుల చదువుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సక్రమంగా ఉండదని మరొక కారణంతోను కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవేటు పాఠశాలలకు పంపుతున్నట్లు సమాచారం. ఈ విషయం ఉపాధ్యాయులకు సవాల్‌గామారింది. కొన్ని పాఠశాలల్లో మాత్రం గత 10వ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాల్లో తిరిగి ప్రచారం నిర్వహిస్తే తప్ప వారినమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని విద్యావ్యవస్థను సక్రమంగా గాడిలో పెట్టడంతోపాటు సకాలంలో జెవి కిట్లును అందజేసి మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గంలో 13న యువగళం పాదయాత్ర

**ఆత్మకూరు, జూన్11ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర 13వ తేదీ సాయంత్రం 4గంటలకు మర్రిపాడు మండలంలో ప్రవేశిస్తుందని టిడిపి నాయకులు తెలిపారు. కదిరినాయుడుపల్లిలో గ్రామస్తులతో మాట్లాడి అనంతరం కుంటనీళ్ళపాడు మీదుగా చుంచులూరుకు చేరుతుందన్నారు. 2వ రోజు చుంచులూరు మీదుగా చాపురాళ్ళపల్లి, యాకర్లపాడు, ఎగువపల్లి, గుడిగుంట, చిలకలమర్రి, మంగుపల్లి, కామిరెడ్డిపాడు వరకు సాగుతుందన్నారు. 3వరోజు కామిరెడ్డిపాడుమీదుగా సంజీవనగర్, అనంతసాగరం, గంగుంట, సోమశిల కూ డలి వద్ద బహిరంగసభ, మంచాలపల్లి మీదుగా పెన్నా వంతెనపై వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయిమండలంలో ప్రవేశిస్తుందన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి మేకపాటి జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు, జూన్11ప్రభాతవార్త:** నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు , వైసిపి సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మాజీ ఎంపి రాజమోహన్‌రెడ్డి చే ఆయన అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ కేక్‌ను కట్‌చేయించి సంబరాలు చేశారు. ఈసందర్బంగా ఎంపి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై తనకుటుంబంపై ఇంతటి ప్రేమాభిమానాలను చూపుతున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంనుంచే కాక జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మేకపాటి అభిమానులతో ఆప్రాంతం కోలాహలంగా కనిపించింది. అభిమానులు మాజీ ఎంపి మేకపాటికి పూలబొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు.

## వేపినాపిలో మాజీ యంపీ మేకపాటి 79వ జన్మదిన వేడుకలు



**వేపినాపి(రాపూరు), జూన్11ప్రభాతవార్త:** నెల్లూరు మాజీ యంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి 79వ జన్మదిన వేడుకలను ఆదివారం వేపినాపి గ్రామం లోఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నూతనంగా విగ్రహప్రతిష్ట చేస్తున్న రామాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసినజన్మదిన కేక్‌ను మేకపాటి రాజమోహన్ రెడ్డి, తన బావమరు దులు, కుటుంబసభ్యులతో కలసి కట్ చేశారు. అనంతరం ఆయన జన్మదిన కేక్‌ను తిరుపతి జిల్లా అధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి, రాపూరు మాజీ సమితీ అధ్యక్షుడు పాపకన్ను రాజశేఖర్ రెడ్డికి తినిపించారు. ఈ సందర్బంగాపెద్ద ఎత్తున నాయకులు హాజరై మేకపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డుచైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,యంఎల్‌సీ మేరిగ మురళీధర్,మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి,రాపూరు సొసైటీ అధ్యక్షుడు పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డి, మన్నెం కిశోర్ రెడ్డి,నెమళ్లపూడి సురేష్ రెడ్డి,రాపూరు మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, పెద్ద ఎత్తున పలువురు వైసిపి నాయకులు,పాపకన్ను,మేకపాటి అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి అనిల్‌కుమార్ యాదవ్



**బిట్రగుంట, జూన్11, ప్రభాతవార్త:** బోగోలు మండల వై.సి.పి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు స్వగృహానికి రాష్ట్ర మాజీమంత్రి నెల్లూరు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ ఆదివారం విచ్చేశారు.ఇటీవల మండల వై.సి.పి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు కుమార్తె రాగపావని వివాహం జరిగింది.అయితే అనివార్య కారణాలవల్ల పనుల వత్తిడితో వివాహానికి మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ హాజరుకాలేదు దీంతో ఆయన ఆదివారం బోగోలుకువిచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశాడు.మాజీ మంత్రి తమ స్వగృహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించడంతో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు కృతజ్ఞతలు తెలియజేశాడు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిభిరం



**జలదంకి, జూన్11, ప్రభాతవార్త:** జలదంకి శాఖ గ్రందాలయంలో గత 35రోజులనుంచి విద్యార్థులకు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిభిరం ఆదివారంతో ముగిశాయి.ఈనెలరోజులపాటు చిన్నారులకు కదలు,కదనాలు,సృజనాత్మకత,పుస్తక పఠనం,పుస్తక సమీక్షలు,చిత్రలేఖనం,పేపర్ ఆర్ట్స్,చెస్, క్యారమ్స్,పదవినోదం వంటి పలుర కాల పోటీలు వంటి కార్యక్రమాలు పిల్లల్ని ఎంతో ఆనందడోలికల్లో ముంచెత్తింది.ప్రతిరోజు ఉదయం 8గంటనుంచి మద్యాహ్నం వరకు వారికిష్టమైన కదనాలు,ఆటలతో ఉర్రూతలూగించి ఆనంతరం పలు రకాల తినుబండారాలనుకూడా అందజేసేవారు.చివరిరోజు పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు జలదంకి జాల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండారెడ్డి,ప్రాదమిక పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ఇమ్మానియేలు చేతులమీదుగ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈసందర్భంగ బండాగారి విజయలక్ష్మి మాట్లాడుతు.ఒక మంచి కార్యక్రమాన్ని విజయవంతంచేసిన ప్రతివక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.నూతన గ్రందాలయ భవనంతో ఆహ్లాదకరంగ చిన్నారులు ఎంతో ఎంజాయ్‌చేశారని ఇలాగే ప్రతిరోజు గ్రందాలయానికి విచ్చేసి విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆమె ఈసందర్బంగ కోరారు.

## లోతట్టు ప్రాంతంలో అంగన్‌వాడి బిల్డింగ్ నిర్మాణం సేఫ్‌కాదు



**జలదంకి, జూన్11, ప్రభాతవార్త:** జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీ పరిధిలోని కర్కోలుపాళెంలో నూతన అంగన్‌వాడి భవన నిర్మాణానికి ఎంపికచేసిన స్థలం అనువైనదికాదని గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు.వర్షాకాలంలో లోతట్టు ప్రాంతమై పైపొలాలలోని నీరంతా ఆమార్గంలోనుంచి కిందివాగుకు వెళ్ళవలసి వుంటుందని అంటున్నారు.అంతేకాకుండా చివరి ప్రాంతమై చిన్నారులకు అంత శ్రేయస్కరమైనది కాదని ఈవిషయం స్థలపరిశీలనకు వచ్చిన అధికారులకు స్పష్టంగ వివరించి చెప్పడం జరిగిందన్నారు.మెరకప్రాంతంలో పాడుబడిన ప్రభుత్వ భవన స్థానే ఈనూతన బిల్డింగ్ నిర్మిస్తే అన్నివిధాల భాగుంటుందని వారు అభిప్రాయ పడుతున్నారు.పదికాలాలపాటు పసిబిడ్డలు చదువుకునే సరస్వతి నిలయంపై ఆదిలోని ఓమంచినిర్ణయం తీసుకుంటే భవిషత్‌లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావ ని తల్లి,దండ్రుల అభిప్రాయాన్నికూడా పరిగణలోకి తీసుకొని అదికారులు సరైన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తిచేస్తున్నారు.

## ఘనంగా జెట్టి శేషారెడ్డి 13వ స్మారకరాష్ట్రస్థాయి సదస్సు



**నెల్లూరు, జూన్11 ప్రభాతవార్త-విద్య:** డాక్టర్ జెట్టి శేషారెడ్డి 13వ సార్మక రాష్ట్రస్థాయి సదస్సును ఆదివారం నగరంలోని స్థానిక అపోలోహాస్పిటల్ సెంటర్‌లోని జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మాజీ ముఖ్య కార్యదర్శి పివి.రమేష్ ఐఏఎస్ పాల్గొని మాట్లాడారు.ప్రజలు ఆరోగ ్యంగా ఉంటేనే దేశం ముందడుగు వేస్తుందన్నారు. ఎవరి ఆరోగ్యాన్ని వారే కాపాడుకునే స్థాయి, స్తోమతలు అనేకమంది పేద ప్రజలకు ఉండవటి అటువంటి సందర్భాల్లో పేదల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వ్యాదులను నయం చేయటం ఎంత ముఖ్యమో నూతన వ్యాధులు సంక్రమించకుండా చూసుకోవటం కూడా అంతే ముఖ్యమన్నారు. మంచి ఆరోగ్యం ప్రజల హక్కుఅని తెలిపారు. ఆరోగ్యరంగానికి బడ్జెట్ పెంచటంతోపాటూ ఆరోగ్యవ్యవస్థను, వైద్య విద్యను సంస్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మరో ముఖ్యఅతిధి మాజీ ఎమ్మెల్సీ,ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతు జాతీయవాదం-ప్రస్తుత పోకడలు అనే అంశంపై మాట్లాడారు. దేశం, జాతీయత అనేవి ఆదునిక భావనలని , ప్రస్తుత పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. మతం ఆధారంగా దేశాన్ని,దేశభక్తిని , లెక్కగడుతున్నారని, వారి విధానాలను ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టిశేషారెడ్డి ట్రస్టు తరుపున చంద్ర రాజగోపాల్, ఆర్.నగేష్, యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు నవకోటేశ్వరరావు, ఎం.రాము, సతీష్ రాజేశ్వరరావు, ఎంవి.రమణయ్య, విరపు బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో గ్రామ దేవతకు పూజలు



**కలువాయి జూన్ 11 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కలువాయిలోని గ్రామ దేవత శ్రీకలువాయమ్మ ఆలయనందు ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. దూరప్రాంతాల నుండి భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని పూజలు నిర్వహించి భక్తి శ్రద్దలతో అ వ ు్మ ఎ ా రి ని వేడుకున్నారు.ఆదివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేకంగా తలనీలాల కార్యక్రమాలు అమ్మవారికి సమర్పించారు. ఈకార్యక్రమంలో భక్తులతోపాటు జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,మండలాధ్యక్షురాలు ఆర్ లక్ష్మీదేవి, కార్తిక్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## అన్నాక్యాంటిన్ ప్రారంభంలో అతిరధమహారధులు



**ఉదయగిరి జూన్ 11 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని గండిపాళెం రహదారిలో మా పౌండేషన్ అధినేత మన్నెటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అన్నా క్యాంటిన్ ప్రారంభించారు. ఇప్పటికే వింజమూరు మండలంలో మరియు ఉదయగిరిలో చలివేంద్రాలు ప్రారంభించి ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తాలు అందిస్తే సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న మన్నెటి వెంకటరెడ్డి ఉదయగిరి ప్రజలకోసం అన్నా క్యాంటిన్ ప్రారంభించడం చాలా సంతోశకరమైన విషయమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.ఈకార్యక్రమానికి మాజీ మంత్రి సోమిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు,కంభం విజయరామిరెడ్డి,చెంచలబాబుయాదవ్, ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతు జగన్‌పాలనలో పేదవాడికి పట్టెడన్నం పెడుతున్న అన్నా క్యాంటిన్లు తీసివేసి ప్రతి పేదవాడి పొట్టమీద దెబ్బకొట్టి రాక్షసానందం పొందారని అలాంటి వారు ముందుముందు రోజులలో ప్రజల ఆహానికి గురికాక తప్పదని హెచ ్చరించారు.ఉదయగిరిలో అన్నా క్యాంటిన్ ఆరంభించిన మన్నెటి వెంకటరెడ్డిని వారు ఈ సందర్బంగా సన్మానించారు.

## అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారులకు ఘన సన్మానం




**బుచ్చి జూన్ 11 ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి నెలలో జరిగిన మొదటి ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలలో కృష్ణా జిల్లాకు చెందిన విజయ్‌కుమార్ గోగులమూడి, పొన్నాడహనీత్‌నాగ్,మల్లవరపు శివాంజనేయులు భారత జట్టు తరపున పోటీలలో పాల్గొన్నారని ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు భీమతాటి వెంకటరమణయ్య, ఆదివారం తెలిపారు. వారికి రాష్ట్ర అసోసియేషన్ తరపున బుచ్చిరెడ్డిపాళెంలోని రైన్‌బో ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఈ సందర్బంగా సన్మాన కార్యక్రమ సభను నిర్వహించారు. మొదటి ఏషియన్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న భారత జట్టులో మన రాష్ట్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారులకు ఈ అవకాశం దక్కడం హర్షించదగ్గ విషయమని వెంకటరమణయ్య తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ షూటింగ్‌లో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పరుశరాముడు మాట్లాడుతు భారత ప్రభుత్వ క్రీడా మంత్రిత ్వ శాఖ చే గుర్తింపు పొందిన షూటింగ్ బాల్ పెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ రవీంద్రసింగ్ తోమర్‌కి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. సెప్టెంబర్ నెలలో బుచ్చిరెడ్డిపాళెంలో జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అద్యక్షులు మోర్ల భరత్‌కుమార్, సీనియర్ క్రీడాకారులు దేవేంద్ర,పరమేశ్వర్‌రెడ్డి,భరత్‌కుమార్,నవ్య,సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులను ఆదుకోవాలని వెంకయ్యనాయుడుకు వినతిపత్రం



**మర్రిపాడు, జూన్11ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పొగాకు రైతులను ఆదుకునేందుకు భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు పొగాకు రైతు సంఘ నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. నర్రవాడలోని వెంగమాంబపేరంటాల ఉత్స వాల్లో పాల్గొనే నిమిత్తం వెంకయ్యనాయుడు నరవాడకు విచ్చేశారు. ఈసందర్భంగా పలు వేలం కేంద్రాలకు సంబంధించి రైతు సంఘ నాయకులు ఈమేరకు వినతిపత్రం అందజేసినట్లు డిసిపల్లి రైతు సంఘం నాయకుడు గాలి నరసపనాయుడు తెలిపారు .భారత పొగాకుబోర్డు ద్వారా పొగాకు వేలం ప్రక్రియలో బోర్డు నిర్ణయం మేరకు అధికార కొనుగోళ్ళు పూర్తయ్యాయన్నారు. అదనపు పొగాకు కొనుగోళ్ళకు 0 శాతం అపరాధ రుసుంతో కొనుగోళ్ళు చేపట్టాలని కోరామన్నారు.ఈ మేరకు కేంద్రంలోని వాణిజ్యమంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసి పొగాకు బోర్డుపై వత్తిడి తెచ్చి కొనుగోలు చేపట్టాలని రైతు నాయకులు వెంకయ్యనాయుడు కోరామని గాలి నరసపనాయుడు తెలిపారు.

## ఎర్రబల్లిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం



**కలువాయి జూన్ 11 ప్రభాతవార్త:** మండలంలోని ఎ ర్రబల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్స వం ను నిర్వాహకులు ఎన్ పెంచలస్వామి ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్స వాలలో భాగంగా మూడు రోజులుపాటు నిర్వహించిన కార ్యక్రమాలను ఆలయ బృందం పురోహితులు వేడుకగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవారి ఉత్స వ మూర్తులను విశేషంగా అలంకరించి కళ్యాణ మహోత్స వంలో స్వామి వారి విశిష్టతను తెలియజేస్తు పండితులు కళ్యాణం జరిపించారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు.కళ్యాణం అనంతరం భక్తులకు నిర్వాహకులు వస్త్రాలు పంపీణి చేశారు. మద్యహ్నాం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.సాయింత్రం వేడుకగా గ్రామోత్స వం కార్యక్రమం జరిగింది.స్వామి వారికి శంకుచక్రాన్ని దాతులు విజయ్ అందించగా తురకా చిన్నయ్య శిరిషా దంపతులు పట్టుగొడుగులను స్వామి వారికి సమర్పించారు.

## సోమిరెడ్డి నవ్వులపాలు



**వెంకటాచలం జూన్ 11 ప్రభాతవార్త:** సోమిరెడ్డి పార్టీలో చేరికలు పదేపదే నవ్వులపాలువుతున్నా పట్టించుకోకుండా పవర్తించడం పట్ల ప్రజలు సోమిరెడ్డిని నమ్మరని జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకటశేషయ్య ఆరోపించారు. కాకుటూరులో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించిన సోమిరెడ్డి,ఎదురుదెబ్బ తగిలింది,టిడిపి పార్టీలో చేరలేదని వైసిపి పార్టీలో కోనసాగుతున్నామని కండవాలు వేసుక్ను నాయకులు తిరిగి కాకాణి గోవర్దన్ ఆద్వర్యంలో వైసిపి పార్టీలో ఉంటామని వెల్లడించారు.పబ్లిసిటి కోసం పిలిపించి కండవాలు కప్పిడం సోమిరెడ్డికి అలవాటన్నారు. .వైసిపి పార్టీలో కోనసాగతామని తెలిపారు.ఇక నైనా టిడిపి నాయకులు పబ్లిసిటి పిచ్చి మానుకోవాలని హితవుపలికారు.

## నేదురుమల్లి రాంకుమార్ రెడ్డితో కోన ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి బేటి



**రాపూరు, జూన్11ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ వైసిపిసమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డితో ఆదివారం పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల వైసిపి నాయకుడు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి సమావేశమైనారు. వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో నేదురుమల్లితోసమావేశమైన చెన్ను తిరిపాల్ రెడ్డి, మండలంలో వున్న పలు పెండింగ్ సమస్యలను, అభివృద్ది పనుల గూర్చి రాంకుమార్‌రెడ్డితో చర్చించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్బంగా పలువురు వైసిపి నేతలు రాంకుమార్ రెడ్డికి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలి

**కావలి రూరల్, జూన్ 11 ప్రభాతవార్త** బాలబాలికలు పుస్తక పఠనం ద్వారా జ్ఞానసంపదను పెంపొందించుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలియజేశారు. కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ శాఖ గ్రంధాలయం నందు ఈ నెల 8వ తేది నుండి 11వ తేది వరకు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు శాఖా గ్రంధాలయాధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో జరిగాయి. ఆదివారం ముగింపు సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా గ్రంధాలయాలను సందర్శించి పుస్తక పఠనం అలవర్చుకొని మేధావులుగా ఎదగాలని కోరారు. లోక్‌అదాలత్ సభ్యులు, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవిసెలవుల్లో కథలు,కథనాలు, సృజనాత్మక నృత్యాలు, దేశ భక్తిని పెం పొందించుకోవడానికి గ్రంధాలయాలను సందర్శించాలన్నారు. పిజి సెంటర్ ప్రొఫెసర్ టి.మంజుల మా ట్లాడుతూ విద్యార్థులు, యువత పోటీ పరీక్షలకు గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## పొణకా కనకమ్మ సేవలు ప్రశంసనీయం



**బుచ్చి జూన్ 11 ప్రభాతవార్త** జిల్లాకు చెందిన మణిమకుటాహారం పొనకా కనకమ్మ అని తన యవాదాస్తిని ఎవి విద్యకు అర్పించిన త్యాగశీలిఅని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ కొనియాడారు. ఈకార్యక్రమానికి సామాజిక సమరసతా వేదిక బుచ్చి నగర అధ్యక్షులు పనితి వెంకటరమణయ్య వ్యవహరించారు. అనంతరం పొనకా కనకమ్మ 132 వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు వంద సంవత్సరాల క్రితమే కస్తూరిదేవి విద్యాలయాన్ని ప్రారంభించి విద్యకు విశేష కృషి చేశారని వారు కొనియాడారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం మినగల్లు గ్రామంలో ఆమె అమ్మమ్మ ఇంటిలో జన్మించడం జరిగిందని అన్నారు. గాంధీజి ఆశయాలను అనుసరిస్తు ఖద్దరు ధరించారు. పల్లిపాడులోని గాంధీ ఆశ్రమానికి తన స్థలాన్నిఅందించారు. కరువు సమయంలో పేదలకు హరిజన,గిరిజనులను అక్కున చేర్చుకొని వారికి ఆహారాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా కనకమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నేలనూతల శ్రీదర్, తిప్పవర్జన నరసిం హమూర్తి,రాయపూడి శరత్‌బాబు,గండికోట సుధీర్‌బాబు, సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తున్నాం




**కావలి, జూన్ 11 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి ద్రోహం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి చెందిన కేంద్ర హోం శాఖా మాత్యులు అమిత్‌షా విశాఖపట్నం పర్యటనను వ్యతిరేకిస్తున్నామని వామపక్ష పార్టీల నేతలు హెచ్చరికలు చేశారు. కావలి పట్టణం ఏరియా వైద్యశాల ఎదురుగా జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన నినాదాల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి కె. నాగరాజు, సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ నేత కరవది భాస్కర్‌లు మాట్లాడారు. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. మన రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై ఇచ్చిన అనేక హామీలు కేంద్రం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని దుయ్య బట్టారు. మన రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర మంత్రి అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గుండెకాయ లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం దుర్మార్గమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌తో పాటు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు స్వస్తి చెప్పకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరికలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. బిజెపి పాలనకు చర మగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు జి.మధుసూదన్‌రావు, పి.తిరుపాలు, పెంచల నరసింహం, సిపిఐ నాయకులు నరసింహారావు, సిఐటియు నాయకులు కె.జాన్, పి.రత్నం, వి.వెంకటేశ్వర్లు, వీసం బాబురావు, ఎఐటియుసి నాయకులు మల్లి అంకయ్య, ఆదినారాయణ, వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



కోవూరు, జూన్ 11 ప్రభాతవార్త : కోవూరులోని సచివాలయం-3 పరిధిలో సోమవారం ఉదయం నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే ప్రస న్నకుమార్‌రెడ్డి పాల్గొంటారని వైసీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## అజీజ్‌ని పరామర్శించిన గునుకుల కిషోర్



**నెల్లూరు జూన్ 11, ప్రభాతవార్త-వైద్యం** అనారోగ్యంతో కొంత కాలంగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్‌ని నగరంలోని హరనాథపురంలో ఉన్న ఆయన నివాసంలో ఆదివారం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల.కిషోర్ పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న వైసీపీని కూల దోసేం దుకు కృషి చేయాలని ఆయనని కోరారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం



నెల్లూరు,జూన్11 ప్రభాతవార్త-విద్య గత 30రోజులుగా నగరంలోని స్థానిక రంగనాయకులపేట శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం ఆదివారంతో ముగిసింది. శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన చిన్నారులకు లైబ్రేరియన్ పి.అరుణ బహుమతులు అందజేశారు. అలాగే ఎంతో శ్రమకోర్చి విద్యార్థులకు ఈ శిబిరంలో వివిధ అంశాలపై అవగాహన కల్పిచేందుకు కృషిచేసిన ప్రజాసైన్స్ వేదిక నగర అధ్యక్షులు సతీష్‌ను జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ శిబిరాల విజయవంతానికి కృషిచేసిన అందరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలకు దిగితే సహించం



**కావలి, జూన్ 11 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో అభివృద్ధి, అవినీతిలపై బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ బాధ్యతాయుతంగా ప్రశ్నిస్తే వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులు వ్యక్తిగత విమర్శల దూషణలకు దిగజారడం దారుణమని బిజెపి నేతలు హెచ్చరించారు. వైసిపి నేతల వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. కావలి పట్టణంలోని నమస్కార్ సమావేశ మందిరంలో ఆదివారం బిజెపి నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవిలు మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించి రకరకాల దోపిడీలకు పాల్పడుతూ కోట్లలో అక్రమంగా సంపాదించారని, దమ్ముంటే అభివృద్ధి, అవినీతిలపై చర్చకు సిద్ధమని బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ చెప్పడం జరిగిందన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడలేదని ఆయన కళుగోళ శాంభవి ఆలయం వద్ద ప్రమాణం చేయాలని కోరడం కూడా జరిగిందన్నారు. అంతేతప్ప ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి,వైసిపి నేతల వ్యక్తిగత విమర్శలు ఆయన చేయలేదన్నారు. సిద్ధాంతం, క్రమశిక్షణ కలిగిన భారతీయ జనతా పార్టీలో ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఏ నాయకులు మాట్లాడినా సంప్రదాయపద్ధతిలోనే మాట్లాడటం జరుగుతుందన్నారు. వ్యక్తిగత దూషణల నిందలు చేయడం ఈ పార్టీకి చేతకాదన్నారు. అభివృద్ధి చూపించి, అవినీతి చేయలేదని నిరూపించమంటే ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తన భజనపరుల చేత మాట్లాడించి వ్యక్తిగత విమర్శలు చేయించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై ప్రతి నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యేపై చార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కావలికి వచ్చిన సమయంలో తమ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ అవినీతిపై వినతి పత్రం ఇచ్చేందుకు వెళితే పోలీసులు అడ్డుకొని నానా యాగి చేశారన్నారు. ఈ ఎమ్మెల్యే అవినీతి బాగోతంపై గవర్నర్‌ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కావలి ప్రాంతానికి చెందిన జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ ఇక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నించడం జరిగిందన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు సహేతుకమైన సమాధానం చెప్పకుండా భరత్‌కుమార్ తల్లిదండ్రులపై, వ్యక్తిగతంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అవినీతిని గురించి ప్రశ్నిస్తే కావలి నుంచి తరిమికొడతారా, ఏ సమాజంలో మనం వున్నామో అర్థమవుతుందని వైసిపి నేతల పోకడలపై విరుచుకుపడ్డారు.

దళిత నేతలారా భజనలు ఆపండి... కావలి వైసిపి దళిత నేతలు ఎమ్మెల్యేకు భజనం చేయడం ఆపి దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు. దళిత నేత సుధాకర్, కావలి ముసునూరు కరుణాకర్ చావుల్లో ఈ దళిత నేతలు ఆనాడు ఎక్కడికి వెళ్లారని బిజెపి నేతలు ప్రశ్నించారు. ఈ రోజు తగుదనమ్మా అంటూ కొంతమంది దళిత నేతలు ఎమ్మెల్యేకు భజనం చేస్తూ మెప్పు పొందేందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడిపై వ్యక్తిగత దూషణలకు దిగడం మంచిపద్ధతి కాదన్నారు. కావలి తుమ్మలపెంట రోడ్డులో అక్రమంగా వెంచర్లు వేసిందేవరో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు పెట్టిన ఖర్చు తుమ్మలపెంట రోడ్డు, ముసునూరు రోడ్డు అభివృద్ధికి వెచ్చిస్తే బాగుండేదన్నారు. ప్రజాస్వామ్యంలో బెదిరింపు దోరణలు మంచిది కాదన్నారు. వైసిపి నేతలు తమ తప్పిదాలు కప్పిపుచ్చుకొని ఎదురుదాడులు దిగడం పట్ల ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలకు స్వస్తి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, బిజెపి నేతలు ఉదయలక్ష్మి, పరుసు వెంకటేశ్వర్లు, మందా కిరణ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## నేటి నుంచి ఒంటి పూట బడులు



**కోవూరు, జూన్ 11 ప్రభాతవార్త** : వడగాల్పులు, తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఈ నెల 17వ తేది వరకు ఉదయం 7.30 గంటల నుంచి 11.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఈ మేంకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కూడా అందాయని మండల విద్యా శాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఒంటిపూట బడులు మాత్రమే అన్ని ప్రభుత్వ , ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 8.30 నుంచి 9 గంటల మధ్య విద్యార్థులకు రాగి జావ అందించాలని, 11.30 నుంచి 12 గంటల మధ్య మధ్యాహ్న భోజన పథకం అందజేయాలనిఈ సందర్భంగా ఆయన తెలిపారు. జూన్ 19 నుంచి యథావిధిగా పాఠశాలలు నడుస్తాయన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు మజ్జిగ,కొబ్బరినీళ్ల పంపిణీ




**నెల్లూరు,జూన్11 ప్రభాతవార్త-విద్య** మండుటెండలను సైతం లెక్కచేయకుండా రోడ్లపైనే ఉంటూ ప్రజల కోసం డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసుల సేవలు ఏనలేనివని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. యంగ్ ఇండియన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎండల్లో డ్యూటీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీ సులకు ఆదివారం మజ్జిగ, కొబ్బరినీళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గునుకుల ముఖ్యఅతిదిగా పా ల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండువేసవిలో ఒ అరగంట బయట తిరిగితేనే మనకు కళ్లుతిరిగి, డీహైడ్రేషన్‌కు గురి అవుతున్నామని, అయితే అటువంటి పరిస్థితులను లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు నగర రోడ్లపై ఎటువంటి సదుపాయాలు లేకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసులు సేవలు మరువలేనివన్నారు. ఇంతటి సేవా వారధులకు చిరుసాయంగా తాము ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అనేకమంది విద్యార్థులను చదు వుకోసం సాయం చేస్తున్న యంగ్‌ఇండియన్ సంస్థ భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ట్రస్టు సభ్యులు పవన్,శివ, రమేష్, కోటి, శ్రీమంత్, భవిశెట్టి కిషోర్,పాల్గొన్నారు.

## నగరంలో ఆచార్య అకాడమీ ఏర్పాటు అభినందనీయం




**నెల్లూరు,జూన్11 ప్రభాతవార్త-విద్య** హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో గ్రూప్-1,గ్రూప్-2 సాధించాలనే యువతకు ఉత్తమ శిక్షణ ఇచ్చి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్న ఆచార్య అకాడమి నేడు నగరంలో కూడా వారి నూతన శాఖను ప్రారంభించేందుకు సన్నాహకాలు చేయటం సంతోషంగా ఉందని అన్నమయ్య అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ వైస్‌ఛైర్మన్ ఓబులేష్ నందన్ పేరొ న్నారు. ఆచార్య అకాడమి టీం నగరంలోని స్థానిక వనంతోపుసెంటర్‌లో గ్రూప్స్‌కు సిద్దమైయ్యే అభ్యర్థులకోసం నిర్వహించిన ఉచిత డెమో క్లాసుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం వంటి జిల్లాల్లో గ్రూప్‌కు సిద్ధమౌతున్న యువత అనేక వ్యయప్రయాసలకు ఓర్చి హైదరాబాద్ వంటి మహా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నెల్లూరు నగరంలో వీరు నూతన శాఖను ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలన్నారు. అనంతరం ఆయన అనుభవాలు, సలహాలు, సూచలను విద్యార్థులకు వివరించారు. సంస్థ డైరెక్టర్ మోహన్ మాట్లాడుతు గత అనేక సంవత్సరాలుగా తమ సంస్థ నుండి శిక్షణ తీసుకున్న వందలమంది విద్యార్థులు గ్రూప్ అధికారులుగా ఉద్యోగాలు పొందటం జరిగిందన్నారు. అనేమంది యువత కోరిక మేరకు నగరంలో నూతన శాఖను అతి త్వరలో ఏర్పాటుచేయనున్నామన్నారు. ఇందులో బాగంగా నేడు అభ్యర్థులకు ఉచిత డెమో క్లాసులను ఏర్పాటుచేశామన్నారు. రానున్న రోజుల్లో గ్రూపు1 ప్రిలిమ్స్,గ్రూప్2 సిపిఎం విద్యార్థులకు మరో మారు ఉచిత డెమో క్లాసులు ఏర్పాటుచేయనున్నామన్నారు. అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెంటర్లు రమేష్‌నాయుడు, కెవి.రావు, గౌతమ్,చైతన్య దేవ్, సుధాకర్, వెంకట్, శ్రీనివాస్, రవీంద్రనాద్‌రెడ్డి, ప్రసన్న, హరికృష్ణ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి



**నెల్లూరు జూన్ 11, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతగా చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఏంతైనా ఉందని చర్చి ఆఫ్ సౌత్ ఇండియా, మద్రాసు బిషప్ సహకారంతో 50మంది యువతీ, యువకులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం జరిగిందని, ఇందులో భాగంగా 500కి.మీ పైగా మోటారు సెకిళ్ళపై పర్యటించి దారిలో అక్కడక్కడ ప్రజలతో సమావేశమై అవగాహన పలుచోట్ల చెట్లను నాటి ఆదివారం నెల్లూరులోని సీఎస్ఐ చర్చికి రావడం జరిగిందని చర్చి చైర్మన్ రెవరెండ్ డి.ఫెడరిక్ ఛార్లెస్ తెలిపారు. ఇందులో భాగంగా తమ చర్చి ప్రాంగణంలో 50కుపైగా మొక్కలను నాటడం జరిగిందన్నారు. అలాగే ఇక్కడి నుంచి బయలుదేరి మైపాడు బీచ్‌కి వెళ్ళి సముద్రతీరం వెంబడి ప్రజలు భారీగా పడవేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలపై బీచ్‌కు వస్తున్న సందర్శకులకు ప్లాస్టిక్ వాడకం సరికాదని అవగాహన కల్పిస్తామని, బీచ్ ప్రాంతంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను కొంతమేర తొలగిస్తామని తెలిపారు. నీటిని రక్షించుకుందాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకంపై, హెల్మెట్ ధారణపై కూడా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సీఎస్ఐ చర్చి సంఘ కాపరి రెవరెండ్ రాజారావు, కార్యదర్శి జాయిపీటర్‌లతోపాటు ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఊరందూరు.సురేంద్రబాబు, జనసేన పార్టీ నాయకులు వరప్రసాద్, చెన్నై నుంచి వచ్చిన యువతి, యువకులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక గోడ పత్రిక ఆవిష్కరణ




**కావలి, జూన్ 11 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో ఆదివారం జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, చెకుముకి మాసపత్రిక పంపిణీ,రక్తదాన సేకరణకు సంబంధించి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బెజవాడ రవికుమార్ జెవివి సభ్యత్వ గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల్లో మూఢ నమ్మకాలు పారదోలి శాస్త్రీయ దృక్పదం వైపు చైతన్య పర్చాలన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని కావున భవిష్యత్‌లో జెవివి ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరాలలో పాల్గొనాలని కోరారు. జెవివి పట్టణ కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరాయశర్మ, సహాయ కార్యదర్శి జి.కళ్యాణి, రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరినారపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని భరత్‌కుమార్ విమర్శించడం మంచి పద్ధతి కాదు



**కావలి రూరల్, జూన్ 11 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ విమర్శించడం మంచిపద్ధతి కాదని బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా రైతు సంఘం నాయకులు రామిరెడ్డి కృష్ణారెడ్డి హెచ్చరించారు. రామిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మూడో సారి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించాలని ఆదివారం కావలి పోలేరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేపై భరత్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు అండగా వున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గుండ్లపల్లి భరత్‌కుమార్‌ది పార్టీ పదవి అని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పదవి ప్రజల చేత ఎన్నుకోబడిందన్నారు. నువ్వు ఎమ్మెల్యేని రాజీనామా చేయమంటే చేయాలా అన్నారు. గతంలో పేదలకు భూములు ఇస్తే అవి పంటలు పండించుకోవడానికి వీలు లేకపోతే నీటి సరఫరా కోసం విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేయించి పంటలు పండించేందుకు ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. గత టిడిపి పాలనలో కావలి చెరువుకు నీరు రావాలని తాను పాదయాత్ర చేస్తే స్పందించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నీటిని విడుదల చేశారన్నారు. ఆ మిగులు జలాలను కావలి రూరల్ మండలంలోని చెరువులకు తరలిస్తే ఆ ప్రాంత భూములు సస్యశ్యామలమయ్యాయని గుర్తు చేశారు. ఇంత అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేపై భరత్‌కుమార్ విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బస్సు,బైక్ ఢీ - విద్యార్థి మృతి



**వింజమూరు,జూన్11ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని ప్రసన్న నగర్ సమీపంలో శనివారం రాత్రి బస్సు, బైక్ ఢీకొన్న సంఘటనలో విద్యార్థి చెరుకూరి ఇమ్రాన్ (16) మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనాయి. పోలీసుల వివరాల మేరకు చంద్రపడియకు చెందిన ఇమ్రాన్, గొల్లపల్లి చందు, గుడిపాటి రాజశేఖర్‌లు స్నేహితులు . వీరందరూ చంద్రపడియ నుండి వింజమూరుకు బైక్‌పై వస్తుండగా గోకుల వనం వద్ద వింజమూరు నుండి ఆత్మకూరుకు వెళుతున్న ఆర్టీసి బస్సు బైక్ ను ఢీ కొట్టింది. గొల్లపల్లి చందు, గుడిపాటి రాజశేఖర్‌లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108వాహనంలో మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇమ్రాన్‌ను వింజమూరులోని ప్రవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బస్సు-బైక్ ఢీకొన్న సమాచారం అందుకున్న ఎస్ఐ సి.హెచ్.కోటిరెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇమ్రాన్ ఇటీవల 10వ తరగతి పాసయ్యాడు. ఇంటర్‌లో చేరాల్సి ఉంది. కుమారుని మృతితో తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపిస్తున్నారు.

## రహదారికిరువైపులా కంపచెట్లు తొలగింపు



వింజమూరు, జూన్11ప్రభాతవార్త: వింజమూరు మండలం శంఖవరం గ్రామానికి వెళ్ళే రహదారికిరువైపులా ఏపుగా పెరిగి ఉన్న కంపకరచెట్లను ఆదివారం సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి సూచనల మేరకు కార్యదర్శి సు రేష్ జెసిబితో తొలగించారు. దీనివలన గుండెమడకల రహదారి వద్ద నుండి శంఖవరం గ్రామం వరకు రహ దారి మార్గం సుగమమైంది. కంపచెట్లు తొలగించడంతో గ్రామస్తులకు భయం తొలగింది. ఉపసర్పంచ్ తాటిబోయిన మాల్యాద్రి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ భరత్, గ్రామస్తులు రమణారెడ్డి, గంగిరెడ్డి తదితరులున్నారు.

## ఆరికొండను అభినందించిన నారా



**వింజమూరు, జూన్11ప్రభాతవార్త:** వింజమూరు ఐ టిడిపి మండల కోఆర్డినేటర్ ఆరికొండ శ్రీనివాసులును మంగళగిరి మండల టిడిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అబినందించారు. ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లినేని రామారావ్ సహకారంతో ఉదయగిరి ఐటిడిపి రెడ్డి బత్తిన ఉమాసాయిరాం ఆధ్వర్యంలో చేపట్టిన సభ్య నమోదులో 2500పైగా సభ్యత్వాలు నమోదు చేయడం , అధికార పార్టీ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళడం, టిడిపి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ఆరికొండ ముందంజలో నిలిచాడు. దాంతో చంద్రబాబు నాయుడు ఆరికొండ శ్రీనివాసులును అభినందించారు. యువత పార్టీకి వెన్నెముకగా నిలవాలని త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఒక సైనికుడిలా పోరాడాలని చంద్రబాబు సూచించారని ఆరికొండశ్రీనివాసులు తెలిపారు.